بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 10.07.2020 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరులు హజ్రత్ సఅద్ బిన్ మఅజ్ రజి విశిష్టతల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 10. 07.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

గత జుమాలో తెల్పినట్లుగా బనూ ఖురైజ చేసిన ద్రోహానికి శిక్ష విధించాలని అహ్‌జాబ్ యుద్ధం తరువాత అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదేశించాడు. ఆ క్రమంలోనే వారి కోటలను కట్టడి చేయడం జరిగింది. చివరికి వారు అనగా బనూ ఖురైజ తెగవారు యుద్ధానికి స్వస్తి చేప్పి హజ్రత్ సఅద్‌తో తీర్పును చెప్పించుకొనుటకు సముఖతను తెల్పినారు. వారి కోరిక మేరకు హజ్రత్ సఅద్ తీర్పునిచ్చాడు. ఆ యుద్ధాన్ని గూర్చి వివరముగా తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు:

అహ్‌జాబ్ యుద్ధం కొనసాగిన ఇరవై రోజుల తరువాత ముసల్మానులు తృప్తిగా శ్వాస తీసుకోవడం ప్రారంభించారు. కాని బనూ ఖురైజ తెగను కూడ శిక్షించవలసి యున్నది. ఎందుకనగా వారు చేసిన ద్రోహం మరిచిపోవునంత సామాన్యమైనది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్‌జాబ్ యుద్ధం నుండి తిరిగి వస్తూనే తమ అనుచరులకు "మీరు మీ ఇళ్ళలో విశ్రాంతి తీసుకోకండి, సాయంత్రం కన్న ముందే మనం బనూ ఖురైజ కోటలను చుట్టు ముట్టాలి" అని ఆదేశాలిచ్చారు. కాని అప్పటికే యూదులు కోట ద్వారాలు మూసివేసారు. అలా వారు కోటలోనే దాక్కొని ముసల్మానులతో యుద్ధాన్ని ప్రారంభించారు. ఆ యుద్ధంలో వారి మహిళలు కూడ పాల్గొన్నారు. కాని కొన్ని రోజుల ముట్టడి తరువాత ఇంకా చాలాకాలం వరకు ఇలా బంధీలుగా ఉంటూ యుద్ధం చేయడం సాధ్యం కాదని భావించిన యూదులు సంప్రదింపుల కొరకు వారికి మిత్రులైన మరియు ఔస్ తెగ నాయకులైన అబూ లుబాబ అన్సారిని పంపించమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించుకోవడం జరిగింది. ఫలితముగా హుజూర్ (స) అబూ లుబాబను వారి వద్దకు పంపించారు. అప్పుడు యూదులు అబూ లుబాబతో " తుది తీర్పు చేయు అధికారమును నాకు అప్పగించి మీరు ఆయుధాలను వదలి వేయండి " అని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేస్తున్న సూచనలు మేము విశ్వసించాలా? అని ప్రశ్నించారు. అందుకు అబూ లుబాబ నోటితో అవును అని సమాధానమిస్తూ, తన మెడపై వ్రేలును కోసినవేసినట్లుగా తిప్పెను. వాస్తవానికి అప్పటి వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ తీర్పును గూర్చి ఎలాంటి సంకేతమును బహిర్గతం చేయలేదు. కాని అబూ లుబాబ మాత్రం యూదులు చేసిన తప్పుకు శిక్షగా మరణశిక్ష కాకుండా ఇంకా ఏం తీర్పు ఉంటుందని భావించి వెనుక ముందు ఆలోచించకుండా సంజ్ఞలతో వారికి ఒక విషయాన్ని తెలిపెను. చివరికి ఆ విషయమే వారి అనగా బనూ ఖురైజ వినాశనానికి కారణమైంది. ఆ విషయాన్ని

గ్రహించిన తరువాత మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును అంగీకరించము అని యూదులు తెలియజేశారు. ఒకవేళ యూదులు హుజూర్ (స) గారి తీర్పును అంగీకరించుటకు సముఖతను చూపిఉంటే వారికి కూడ బహుశా ఇతర యూద జాతులను మదీనా నుండి వెలివేసినట్లుగా వెలివేయునట్టి తీర్పు ఇవ్వబడేది. కాని వారి దుదృష్టం కొద్ది వారు " మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పును అంగీకరించుటకు సిద్దముగా లేము అని తెల్పుచూ మేము మా మిత్రపక్షమైన ఔస్ తెగ నాయకులు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ తీర్పును అంగీకరించెదము, వారు ఏ తీర్పునిచ్చినను మేము అంగీకరించెదము" అని రాయభారాన్ని పంపినారు.

సఅద్ బనూ ఖురైజ కోటల వద్దకు చేరుకునే సరికి ఒకవైపు బనూ ఖురైజ తెగవారు కోట గోడలకు అనుకొని నిలబడి సఅద్ కొరకు ఎదరుచూస్తున్నారు. మరోవైపు ముసల్మానులు కూర్చొని ఉన్నారు. ముందుగా సఅద్ తమ తెగవారందరితో నేను ఇచ్చునట్టి తీర్పును మీరు అంగీకరిస్తారా? అని ప్రశ్నించెను. అందుకు వారందరు అంగీకరిస్తాము అని సమాధానమిచ్చారు. ఆ తరువాత సఅద్ బనూ ఖురైజ వారిని ఉద్దేశించి నేను ఇచ్చునట్టి తీర్పును మీరు అంగీకరిస్తారా? అని ప్రశ్నించెను. వారు కూడ అంగీకరిస్తాము అని సమాధానమిచ్చారు. మరల సిగ్గుతో తమ చూపులను క్రిందికి మళ్ళిస్తూ, చిహ్నాల ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్న చోట ఉన్నవారందరిని కూడ " ఇక్కడ కూర్చున్న వారందరు కూడ అనగా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ తీర్పును అంగీకరిస్తామని వాగ్దానం చేయుచున్నారా? అని ప్రశ్నించెను. ఒకవైపు సిగ్గు మరోవైపు బిడియం ఉన్నందున చూపులను క్రిందికి మరలించెను. కాని ఒక న్యాయమూర్తి స్థానంలో ఉన్నందున వారిని కూడ అడిగి తెలుసుకోవాలి కావున అడుగవలసి వచ్చింది. అందుకే తల క్రిందికి వేసుకొని సంజ్ఞలతో వారిని అడిగెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అవును అని సమాధానమిచ్చారు. అలా సఅద్ మూడు వర్గాల వారి నుండి అంగీకారం తీసుకున్న తరువాత బైబిల్ ప్రకారం తీర్పునిచ్చారు. బైబిల్లో ఈ విధముగా గలదు:

నీవు ఏదేని నగరానికి యుద్ధం చేయుటకు వచ్చినచో వారికి ముందుగా శాంతి సందేశమును పంపించుము. అప్పుడు నీకు సమ్మతమైన సమాధానము వచ్చి, నీ కొరకు ద్వారములు తెరవబడినచో ఆ నగరంలో ఉన్న సంపదంతయు నీకే చెందుతుంది. అక్కడి వారు నీకు సేవలు చేస్తారు. ఒకవేళ వారు నీతో శాంతి ఒప్పందంను తిరస్కరించి, యుద్ధం చేయుటకు సిద్ధపడినచో నీవు వారి కోటలను ముట్టడించుము. దేవుడు నీకు ఆ నగరముపై విజయం చేకూర్చునంత వరకు నీవు అక్కడి పురుషులను ఖడ్గంతో హతమార్చుము. కాని మహిళలను, బాలలను, జంతువులను మరియు ఆ నగరంలో ఉన్నదంతయు నీకే చెందును. అలా నీ శత్రువుల సంపదను నీ దేవుడు నీకు అనుగ్రహించినందున అందులో నుండి తినుము.

ఇవి బైబిల్ పదాలు. సఅద్ ఈ పదాలను చదివి అందుకు అనుగుణముగానే తీర్పునిచ్చారు. బనూ ఖురైజ తెగకు మిత్ర పక్షకులైన సఅద్, ఇస్లామీయ ధర్మశాస్త్రము ప్రకారం వారి ప్రాణాలకు రక్షణ కల్పించునట్టి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీర్పు అంగీకరించుటకు సుముఖముగా లేరని గ్రహించినందున ఇలాంటి సందర్భము కొరకు ఇస్తస్నా అధ్యాయంలో మూసా ఇచ్చిన తీర్పును ఎంచకున్నారు. ఈ తీర్పుకు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను గాని, ముసల్మానులను గాని బాధ్యులము చేయలేము. ఈ తీర్పు వారి గ్రంథాలను అనుసరించి ఇవ్వడం జరిగింది. మూసాపై, తౌరాత్ వారిపై, ఇతర జాతులపై వేలాది సంవత్సరాలుగా ఇలాగే వ్యవహరిస్తున్న యూదులను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దయ వారిని పిలిచినప్పుడు వారు తిరస్కరించారు. పైగా మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించుట సిద్ధముగా లేము, కేవలం హజ్రత్ సఅద్ తీర్పును ఆమోదిస్తాము అని సమాధాన మిచ్చారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా వ్రాసారు: నేటి క్రైస్తవ ప్రపంచం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌర్జన్యానికి ఒడిగట్టారు అని అరుస్తుంది. ఇతర సందర్భాలలో ముహమ్మద్

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌర్జన్యానికి ఎందుకు ఒడిగట్టలేదనే విషయాన్ని క్రైస్తవ రచయితలు ఎందుకు గమనించలేదు. ఇతర సందర్భాలలో ఎక్కడ కూడ దౌర్జన్యం కనిపించదు కదా!.కొన్ని వందాల సందర్భాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన దయా కరుణలతో వారిని వదిలి వేయడం జరిగింది. అనేక సందర్భాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించి వదిలి వేసేవారు. కేవలం ఒకే ఒక సందర్భములో శత్రువులు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించమని, ఫలాన వ్యక్తి తీర్పును అంగీకరిస్తామని పట్టుబట్టారు. కావున ఎవరైన దౌర్జన్యానికి పాల్పడినచో అది కేవలం యూదులే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పును అంగీకరించ బోమని ప్రకటించుకొని స్వయముగా తమ ప్రాణాలపై తామే దౌర్జన్యం చేసుకున్నారు. మరెవరైన వారిపై దౌర్జన్యం చేసినచో మూసా (అ) కూడ వారిపై దౌర్జన్యం చేశారు. వారు ముట్టడి చేయబడిన శత్రువుల కోసం దేవుని నుండి ఆదేశాలను పొంది ఇలాంటి తీర్పులను జారి చేయడం జరిగింది. ఒకవేళ ఇది దౌర్జన్యమైనచో క్రైస్తవ రచయితలు కేవలం మూసా(అ) ను దౌర్జన్యుడిగా చిత్రీకరించాలి, అదే విధముగా ఇలాంటి బోధనలు అవతరింపజేసిన మూసా (అ) దేవున్ని దౌర్జన్యుడిగా చిత్రీకరించాలి.

ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు కూడ విపులీకరించి వ్రాసారు. వారు ఇలా వ్రాసారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ బిన్ ముఆజ్ రజి తీర్పును వినగానే ఊహించని విధముగా " నీ ఈ తీర్పు దేవుని ఆకాంక్ష మేరకు గలదు. దీనిని ఎవరు కూడ దాటవెయ్యలేరు" అని తెల్పినారు. ఇదంతయు దేవుని ఆకాంక్ష మేరకు కొనసాగుతున్నందున హుజూర్ (స) నోటిలో నుండి ఊహించని విధముగా ఖద్ బ హుక్మే లిల్లాహ్ అనగా ఓ సఅద్! నీ తీర్పు దేవుని అభిష్టాను సారమే అని, దానిని మార్చివేయు శక్తి ఎవరికి లేదని అర్థమవుతుందని పలికారు.

బనూ ఖురైజాకు విధించిన శిక్ష విషయంలో ముస్లిమేతర రచయితలు ఎంతో దారుణమైన రీతిలో ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లంపై దాడులు చేస్తుంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా వ్రాసారు: ఈ ఆరోపణకు సమాధానముగా ఇక్కడ గుర్తుంచుకోవలసి మొదటి విషయమేమనగా, బనూ ఖురైజా పట్ల చేయబడిన తీర్మాణం దేనినైతే వీరు దౌర్జన్యపూరిత తీర్మాణమని భావిస్తున్నారో ఆ తీర్పును సఅద్ బిన్ ముఆజ్ ఇచ్చారు. అంతేగాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మాత్రం కాదు. కావున ఆ తీర్పు హుజూర్ (స) ఇవ్వనప్పుడు హుజూర్ (స)పై ఆరోపణలు చేయడం సరికాదు. రెండవ విషయమేమనగా, ఇవ్వబడిన తీర్పు అక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఏ మాత్రం తప్పుడు తీర్పు కాదు. దౌర్జన్యపరమైన తీర్పు అంతకన్నకాదు. మూడవది, సఅద్ తీర్పును ఇచ్చుటకు ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తీసుకున్న ప్రమాణం మేరకు హుజూర్ (స) కూడ ఆ తీర్పుకు కట్టుబడి ఉండాల్సి వచ్చింది. నాలుగవ విషయం, స్వయముగా దోషులే తీర్పును అంగీకరించారు. అట్టి తీర్పుపై ఎలాంటి అభ్యంతరంను వ్యక్తపర్చలేదు. ఆ తీర్పును తమ కోసం దైవ విధితముగా భావించారు. కావున అట్టి పరిస్థితులలో హుజూర్ (స) అనవసరముగా జోక్యం చేసుకోవడం సమంజసం కాదు. పైగా ఈ దోషులు శిక్షించబడుటకు ముందు రోజు వరకు వారికి అన్ని రకాల నివాస, భోజన, ఇతర సౌకర్యాలన్ని కల్పించడం జరిగింది. దోషుల మనోభావాలను దృష్టియందుంచు కొని ఒక దోషిని శిక్షిస్తున్నప్పుడు మరోక దోషి అక్కడ ఉండకూడదు అని ఆదేశించడమైనది. ఇదియే కాకుండా ఏ దోషి విషయంలోనైన ఎవరైన క్షమాభిక్ష యాచించినచో వెంటనే క్షమించేవారు. కేవలం వారిని ప్రాణాలతో విడిచి పెట్టడమే కాకుండా వారి భార్య పిల్లలను, వారి ధనమును కూడ వారికి తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించేవారు. అలా వారి సంపదను కూడ వారికి అప్పగించేవారు. ఒక దోషి పట్ల ఇంతకన్న ఎక్కువ దయాదాక్షణాలను ఎవరు చూపగలరు?. కావున బనూ ఖురైజా విషయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆరోపణలు చేయడం ఏ విధముగాను సమంజసం కాదు. ఒక విధముగా చెప్పదలచినచో ఈ ఘటన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ లక్షణాలు, క్రమబద్ధమైన వ్యవస్థ, వారి స్వభావంలో ఉన్నటువంటి కరుణా, క్షమాగుణాల ఒక ఉత్తమ

నిదర్శనం. ఈ కారణం చేతనే మార్గోలేస్ అను రచయిత ఇస్లాం మిత్రుడు కానప్పటికి సఅద్ తీర్పు పరిస్థితులకు అనుగుణముగానే ఉన్నది. ఆ తీర్పు కాకుండా మరే తీర్పు ఆ సమయంలో సరికాదు అని ఏకీభవించడం జరిగింది.

హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయం ఏమనగా, ఆరంభ కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య జరిగినటు వంటి ఒప్పందంలో ఉన్నటు వంటి ఒక నిబంధన ఇలా గలదు. యూదుల నుండి ఏదేని సమస్య తలెత్తినచో వారి సమస్యను వారి ధార్మక గ్రంథాల మేరకే పరిష్కరించడం జరుగుతుంది. అనగా యూదలు ధర్మశాస్త్రాల మేరకు. కావున చరిత్ర ద్వారా తెలియునదేమనగా, ఈ ఒప్పందం ప్రకారమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల సమస్యలను మూసా (అ)) ధర్మశాస్త్రము ప్రకారం పరిష్కరించేవారు. ఇక మనం తౌరాత్‌ను చూసినచో బనూ ఖురైజా చేసినటు వంటి ద్రోహానికి సఅద్ చేసిన తీర్పుకు అనుగుణముగానే అందులో లిఖించబడి యున్నది.

మొత్తానికి బనూ ఖురైజా విషయంలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ కు ఎంత వరకు సంబంధము ఉ ండెనో అంతవరకే ఇక్కడ మాట్లాడుకోవడం సమంజసం. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి గురించి మరి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

జుమా ప్రసంగం చివరిలో హుజూర్ అన్వర్ కొన్ని రోజుల క్రితం మృతి చెందిన గౌ॥ హాజియ రఖియా ఖాలిద్ గారి, గౌ॥ సఫియా భేగం గారి, గౌ॥ అలీ అహ్మద్‌గారి, గౌ॥ రఫీఖాం బిబి గార్లను గూర్చి ప్రస్తావించారు. అదే విధముగా హుజూర్ అన్వర్ లాక్‌డౌన్‌లో మృతి చెందినటు వంటి వారిని కూడ వీరితో కలపి అందరి పరోక్ష జనాజ నమాజ్‌ను ఒకేసారి చదువించారు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |